



స్వచ్ఛ సంకల్పం

పట్టణాల్లో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి నిర్ణయం

- 2026 నాటికి పెరిగే జనాభాను దృష్టిలో ఉంచుకుని చర్యలు
- ప్రతీ వెయ్యి జనాభాకు ఒక టాయిలెట్ సీటు
- స్థలాల ఎంపికకు అధికారుల కసరత్తు
- స్వచ్ఛభారత్-2 కింద కేంద్ర ప్రభుత్వ నిధులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ.3.75కోట్లు మంజూరు

పట్టణ ప్రాంతాల్లో అధునాతన ప్రజామరుగుదొడ్లను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. స్వచ్ఛభారత్ మిషన్-1 కింద దేశవ్యాప్తంగా ఇప్పటికే ప్రజా మరుగుదొడ్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు ఇచ్చిన కేంద్రం.. స్వచ్ఛభారత్ -2 కింద కూడా మరిన్ని నిధులు ఇవ్వడం ద్వారా ప్రజామరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రెండోదశలో రాష్ట్ర ప్రభుత్వానికి మొదటి విడతగా రూ. 34కోట్లను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తన వంతు వాటాగా 50శాతం నిధుల కింద మరో రూ.17 కోట్లను సమకూరుస్తుంది. ఈ మొత్తంతో 1,357 టాయిలెట్ల సీట్లతో కూడిన మరుగుదొడ్లను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఒక నగర పాలక సంస్థ, తొమ్మిది మున్సిపాలిటీలకు రూ.3.75కోట్లు మంజూరయ్యాయి.

హనుమకొండ, ఆగస్టు 16, (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు (పబ్లిక్ టాయిలెట్లు) చాలినన్ని లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు అవసరమైన మరుగుదొడ్లను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. పట్టణాల్లో ఏ ఏ స్థలాల్లో ప్రజా మరుగుదొడ్లు అవసరమో స్థలాను గుర్తించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దశాబ్దాల కిందట నిర్మించిన ప్రజా మరుగుదొడ్లలో చాలా వరకు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని కూల్చేసి ఆ స్థానంలో లేదా మరే ఇతర అనువైన స్థలంలో వీటిని నిర్మించుకోవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొన్నది. నిర్మాణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా భరిస్తాయి.

గ్రామీణుల ఇబ్బందులు

గ్రామాల నుంచి పట్టణాలకు వివిధ పనులపై రోజుకు వేలాది మంది వస్తుంటారు. పాలు, కూరగాయలు అమ్ముకునేవారు, ఇతర చిరువ్యాపారులు, రైతులు తెల్లవారుజామునే గ్రామాల నుంచి బస్సుల్లో, రైళ్లలో బయటు దేరి పట్టణాలకు చేరుకుంటారు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి పట్టణాల్లో ప్రస్తుతం పబ్లిక్ టాయిలెట్లు ఉన్నా.. అవి సరిపోవడం లేదు. రద్దీ ప్రాంతాల్లో ముఖ్యంగా రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ల సమీపంలో, కూరగాయల మార్కెట్లు, చౌరస్తా ప్రాంతాల్లో రద్దీ అధికంగా ఉండడంతో అత్యవసరమైనవారు పబ్లిక్ టాయిలెట్ల వద్ద వేచిచూడాల్సి వస్తోంది. పైగా ప్రస్తుతం ఉన్న పబ్లిక్ టాయిలెట్లలో ఎక్కువ భాగం ఎనిమిది కన్నా తక్కువ సీట్లు ఉన్నవే. కొన్నిట్లో ఐదు మాత్రమే ఉన్నాయి.

పెరిగే జనాభా మేరకు..

స్వచ్ఛ భారత్ మార్గదర్శకాల ప్రకారం మున్సిపాలిటీలో ప్రతీ వెయ్యి జనాభాకు ఒక సీటు చొప్పున ప్రజామరుగుదొడ్లను నిర్మించాలి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పట్టణాల్లో ప్రజామరుగుదొడ్లు ఉన్నా.. ప్రజలకు సరిపడా అందుబాటులో లేవు. పట్టణాలకు సమీప గ్రామీణ ప్రాంతాల నుంచి వేలాది మంది వివిధపనుల నిమిత్తం వస్తుంటారు. వారంతా అత్యవసర సమయంలో ప్రజా మరుగుదొడ్లనే వినియోగించాల్సిన పరిస్థితి. ప్రస్తుతం జారీ చేసిన ఉత్తర్వుల్లో 2026 సంవత్సరం నాటికి పెరిగే పట్టణ జనాభాను అంచనా వేసింది. దాంతోపాటు గ్రామాల నుంచి రోజు పట్టణాలకు వచ్చి పోయే వారిని పట్టణ జనాభాలో 5శాతంతో లెక్కించి కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. అయితే నిర్వహణలో ఉన్న మరుగుదొడ్లలో పరిశుభ్రత లోపిస్తోందనే ఆరోపణలున్నాయి. డబ్బులు చెల్లించి వినియోగించే (పే అండ్ యూజ్) మరుగుదొడ్ల నిర్వాహకులు రెట్టింపు వసూలు చేస్తున్నా బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

స్థలాల ఎంపికకు కసరత్తు

పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి స్థలాల ఎంపికే పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. రద్దీ కూడళ్లలో అనువైన స్థలాలు దొరకడం లేదు. ఒక వేళ దొరికినా చుట్టు పక్కల వారు అభ్యంతరం పెడుతున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్-2 మార్గదర్శకాల ప్రకారం అత్యవసరంగా మరుగుదొడ్డికి వెళ్లాలనుకునేవారికి 2 నిమిషాల్లో మరుగుదొడ్డి వద్దకు చేరుకునేలా నిర్మించాల్సి ఉంటుంది. అది స్థలాల కొరత వల్ల సాధ్యం కావడం లేదు. ప్రధాన రహదారికి ఆనుకొని వీటిని నిర్మించే క్రమంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీంతో దూరంగా స్థలం దొరికిన చోట నిర్మిస్తున్నారు. దీంతో వాటిని ప్రజలు ఉపయోగించుకోలేకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. పబ్లిక్‌గార్డెన్, కూరగాయల మార్కెట్ తదితర నిత్యం రద్దీ ఉండే ప్రాంతాల్లో ఉన్న ప్రజా మరుగుదొడ్లకు తాకిడీ ఎక్కువగా ఉంటోంది. అయితే ఇక్కడ మరుగుదొడ్ల నిర్వాహకులు వాటిని పరిశుభ్రంగా ఉంచకపోవడంతో అక్కడికి వెళ్లడానికి ప్రజలు పెద్దగా ఇష్టపడడం లేదు. ఈ పరిస్థితుల్లో స్వచ్ఛ భారత్ మిషన్-2 కింద మరుగుదొడ్ల నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఆ మేరకు వాటిని నిర్మించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

జనాభా - మరుగుదొడ్లు

వరంగల్ మహానగర పాలక సంస్థ మొత్తం జనాభా 11 లక్షలు. వివిధ పనులపై బయట నుంచి వచ్చేవారు 5 శాతం. అంటే 55వేల మందిని కూడా కలుపుకుంటే 11.55 లక్షలకు చేరుకుంటుంది. ఈ లెక్కన గ్రేటర్ మున్సిపాలిటీ పరిధిలో ఒక్కో పబ్లిక్ టాయిలెట్‌ను 12 సీట్లతో నిర్మిస్తారు. మిగతా మున్సిపాలిటీలైన జనగామ జనాభా బయటి నుంచి వచ్చే పోయే 5 శాతం మందిని కలుపుకుంటే మొత్తం జనాభా 77వేలు, మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బయటి నుంచి వచ్చే 5 శాతం కలుపుకొని మొత్తం జనాభా 60,900, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం జనాభా బయటి నుంచి వచ్చే 5శాతం కలుపుకుంటే 42వేలు, తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం జనాభా బయటి నుంచి వచ్చే 5 శాతం కలుపుకుంటే 27,500. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం జనాభా బయటి నుంచి వచ్చే 5 శాతం మందిని కూడా కలుపుకుంటే 36,750, మరిపెడ మున్సిపాలిటీ మొత్తం జనాభా 5శాతం కలుపుకుంటే 24,150. డోర్నకల్ బల్దియా మొత్తం జనాభా 5 శాతం కలుపుకుంటే 21వేలు, వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం జనాభా 5శాతంతో కలుపుకొని 15,750. వీటిల్లో 8 సీట్లతో కూడిన ప్రజా మరుగుదొడ్లను నిర్మిస్తారు. ఒక్కోదానిపై రూ.20లక్షలను వెచ్చిస్తారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం తన వంతు వాటాగా రూ.10లక్షలను సమకూరుస్తుంది.





మానుకోటలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పూజలు చేస్తున్న మహిళలు

వరలక్ష్మీ.. నమోస్తుతే..

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి వ్రతాలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన మహిళలు
- తీర్థప్రసాదాలను అందజేసిన అర్చకులు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 16 : జిల్లాలో శ్రావణమాసం రెండో శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం వేడుకలు జరుపుకున్నారు. ఉదయం నుంచి మహిళలు, యువతులు ఆలయాల కు చేరుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లల్లో కలశస్థాపన, కుంకుమార్చన, అష్టోత్తర కుంకుమార్చన తదితర పూజలు చేసి, వ్రతాలు నిర్వహించారు. దేవాలయాలకు వెళ్లిన భక్తులకు అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మానుకోట పట్టణం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆయలంలో అర్చకులు తాటిపాముల నర్సింహమూర్తి, దుర్గాప్రసాద్, కౌశిక్‌అమ్మవారికి సామూహిక నివేదన, శెనగలు, పూర్ణాలు, పండ్లతో వాయినాలు సమర్పించుకున్నారు. ఈ వేడుకల్లో చౌడవరపు మంజువాణి, సుజాత, ఇమ్మడి గీతారాణి, జ్యోతి, సోమ చంద్రకళ, సుజాత, శ్రీరంగం సుభాషిణి, కృష్ణకుమారి, శ్రావణి, యిమ్మడి రవి కుమార్, కిషోర్‌లతో పాటు 300 మంది మహిళలు పాల్గొన్నారు.

నర్సంపేట రోడ్డులోని శ్రీమహాగాయత్రీదేవి ఆలయంలో అర్చకుడు వంకోజు జలేంద్రాచార్యుల వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ నేత, మాజీ కౌన్సిలర్ చలమల్ల నారాయణ స్వగృహం, కంబాలపల్లి గ్రామంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు స్వర్ణలత నివాసంలో నిర్వహించిన వరలక్ష్మీవ్రత వేడుకల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ సతీమణి భూక్య ఉమా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

- కేసముద్రం : కేసముద్రం స్టేషన్ శ్రీసీతారామస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తవిడిశెట్టి సుధాకర్, రవీందర్, వెంకటేశ్వర్లు, వేమిశెట్టి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.
- తొర్రూరు : మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలను తొర్రూరు పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. వరలక్ష్మి వ్రతం ఆచరించిన మహిళలు తమ కుటుంబ సభ్యులు, భర్త ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆలయ అర్చకుడు శివశర్మ పాల్గొన్నారు.
- చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా మహిళలు వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఉగ్గంపల్లిలో మహిళలు సాముహికంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సమర్పించిన పట్టువస్త్రాలు వరలక్ష్మి అమ్మవారికి అలంకరించి కుంకుమార్చన చేశారు. అమ్మవారికి ఒడిబియ్యం పోయడంతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు.

రుణమాఫీ సంబురం!

త్వరలో వరంగల్‌లో భారీ రైతు సభ నిర్వహణకు యోచన



- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ఖర్గేకు సీఎం ఆహ్వానం
- రైతు డిక్లరేషన్‌ను ప్రకటించిన ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాట్లకు కసరత్తు
- మూడువిడతల్లో 2.65లక్షల రైతుల ఖాతాల్లో రూ.2,242కోట్లు జమ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

ఎన్నికల హామీగా రైతు రుణమాఫీపై ప్రకటన చేసిన కాంగ్రెస్.. ఇచ్చిన మాట ప్రకారం మూడు విడతల్లో రూ.2లక్షల రుణమాఫీని పూర్తి చేసిన విషయం తెలిసిందే. దీంతో రైతులు రుణమాఫీ సంబురంలో మునిగిన క్రమంలో త్వరలోనే రైతు కృతజ్ఞత సభను నిర్వహించాలని కాంగ్రెస్ యోచిస్తోంది. అయితే 2022 మే 6వ తేదీన వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సభ నిర్వహించిన వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలోనే ఈ రైతు కృతజ్ఞత సభను కూడా నిర్వహించాలని భావిస్తోంది. నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. వాస్తవానికి గత జూలై నెలాఖరునే వరంగల్‌లో సభ నిర్వహించాలని భావించినా.. పార్లమెంట్ సమావేశాలుండటంతో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే సభకు రావడానికి వీలు పడలేదు. ఈ క్రమంలోనే శుక్రవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేసిన నేపథ్యంలో వరంగల్‌లో నిర్వహించబోయే భారీ రైతు సభకు రావాల్సిందిగా రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ఖర్గేలను ఆహ్వానించినట్టు సమాచారం. వారి నుంచి సానుకూల స్పందన రావడంతో 24న లేదంటే 25వతేదీన వరంగల్‌లో రైతు కృతజ్ఞత సభ నిర్వహణ ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. సుమారు ఐదు లక్షల మంది రైతులతో కృతజ్ఞత సభ నిర్వహించే లక్ష్యంతో కసరత్తు చేస్తోంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ నుంచి తిరిగి రాగానే వరంగల్‌లో సభ నిర్వహణపై దృష్టి పెట్టనున్నారని, ఒక వేళ ఆ రోజు కుదరకపోతే నెలఖారులోపు కచ్చింతంగా సభ ఉండి తీరుతుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

రుణమాఫీ.. రైతు హ్యాపీ..

ఇచ్చిన హామీ మేరకు 27 రోజుల్లో మూడు విడతల్లో రూ.2లక్షల రుణమాఫీని అమలు చేయడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూలై 18న తొలి విడత మాఫీని అమలు చేయగా.. మొదటి రెండు విడతల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,08,077 మంది రైతుల ఖాతాలో రూ.1,506.50కోట్ల మాఫీ డబ్బులను ప్రభుత్వం జమ చేసింది. ఇక మూడో విడతలో రూ.1.50లక్షల నుంచి రూ.2లక్షల లోపు రుణమాఫీ ఉన్న 56,704 మంది రైతుల ఖాతాలో రూ.735.29కోట్లను జమ చేసింది. మొత్తం మాడు దశల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 2,64,781మంది

మిగతా 8వ పేజీలో..

ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే సమీక్షలు

- ప్రజలు ఫోన్‌చేస్తే అధికారులు స్పందించాలి
- కొందరి తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు
- మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్



కేసముద్రం మండల సమీక్షా సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న మురళీనాయక్

కేసముద్రం, ఆగస్టు 16 : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. కేసముద్రం రైతువేదికలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి, సమస్యలను సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీనెల మండల సమీక్షా సమావేశం ఉంటుందని, ఈ సమావేశంలో రాసిన మినిట్స్ ఆధారంగా వచ్చే మీటింగ్ కొనసాగుతుందని తెలిపారు. ఏశాఖ అధికారి అయినా ప్రజలు ఫోన్‌చేస్తే ఎత్తి మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం కరెంటు సరఫరా సక్రమంగా అందిస్తున్నప్పటికీ గ్రామాల్లో తరచూ గంటల తరబడి అంతరాయం కలగడం వల్ల ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం ప్రతీనెల 20, 30వ తేదీల్లో వేతనాలు ఇచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో తేదీనే ఇస్తోందని, కొంతమంది అధికారుల తీరువల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని అన్నారు. సమీక్షా సమావేశాల పట్ల ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. అంతకుముందు కేసముద్రం స్టేషన్‌లో నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ కొత్తపల్లి రత్నం ఏర్పాటు చేసిన అమృత ఆగ్రో ఏజెన్సీస్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. సమావేశంలో కేసముద్రం, ధన్నసరి సొసైటీల వైస్ చైర్మన్లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్ రావు, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో హరిప్రసాద్, ఏవో బి.వెంకన్న, అధికారులు పాల్గొన్నారు.


మొక్కలు నాటి సంపూర్ణ ఆరోగ్యం పొందండి

- మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 16 : మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెద్దవి చేసి తద్వారా వచ్చే స్వచ్ఛమైన గాలితో సంపూర్ణ ఆరోగ్యం పొందాలని మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ 23, 24 వార్డు పరిధిలోని తాళ్లపూసపల్లి రోడ్ సెంట్రల్ డివైడర్‌లో ఇటీవల తొలగించిన కోనోకార్పస్ మొక్కల స్థానంలో శుక్రవారం నూతనంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ...కోనోకార్పస్‌తో శ్వాసకోశ వ్యాధులు సంబవించే ప్రమాదముందని అందుకోసం వాటిని తొలగించి వాటి స్థానంలో నూతనంగా మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు. పట్టణంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, కౌన్సిలర్ మార్నేని శ్రీదేవిరఘు, షేక్ ఖలీల్, మార్నేని కిరణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ క్రాంతి పాల్గొన్నారు.

‘పొలం బాట’లో ముందంజ

జిల్లాలో అక్కడికక్కడే విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్న అధికారులు



- జూన్‌లో ప్రారంభమై నేటికి కొనసాగుతోన్న కార్యక్రమం
- ఇప్పటికీ సరి చేసిన 2,395 కరెంట్ స్తంభాలు
- కొత్తగా వేసిన 485 సపోర్టు తీగెలు
- బిగించిన 2,457 లూజు వైర్లు
- ఎన్పీడీసీఎల్‌లో మానుకోట డివిజన్‌కు ప్రథమస్థానం

మహబూబాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది పొలంబాట చేపట్టి.. కరెంట్ సమస్యలను పరిష్కరిస్తున్నారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్) సీఎండీగా బాధ్యతలు చేపట్టిన కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులు, సిబ్బందిని పరుగులు పెట్టిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రైతుల పొలాల వద్దకు అధికారులు వెళ్లి వారి సమస్యను తెలుసుకుని అక్కడికక్కడే వెంటనే పరిష్కరిస్తున్నారు. పొలంబాట కార్యక్రమం జూన్‌లో ప్రారంభమై నేటికి కొనసాగుతోంది. ఇప్పటి వరకు జిల్లాలోని మహబూబాబాద్ విద్యుత్ డివిజన్ వ్యాప్తంగా 2,395 వంగిన, వదులుగా ఉన్న విద్యుత్ స్తంభాలను సరిచేశారు. 485 పాడైన సపోర్టు వైర్లను తొలగించి, వాటి స్థానంలో కొత్తతీగెలను ఏర్పాటు చేశారు. 2,457 లూజు వైర్లను సరి చేయడంతో పాటు కొత్త తీగెలను అమర్చారు. రైతులకు అవసరమయ్యే కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తుండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులను గుర్తించి వెనువెంటనే సమస్యను పరిష్కరించి రైతులకు నాణ్యమైన విద్యుత్ నందించడంలో జిల్లా అధికారులు సఫలీకృతులయ్యారు. దీంతో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల్లో మహబూబాబాద్ విద్యుత్ డివిజన్ ప్రథమస్థానంలో నిలిచింది.

వంగిన కరెంట్ స్తంభాలకు మరమ్మతులు ఇలా..

మహబూబాబాద్ జిల్లాలో 2,395 వంగిన, విరిగిన కరెంట్ స్తంభాలు, తుప్పపట్టిన, కూలేందుకు సిద్ధంగా ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో.. సిమెంట్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. వదులుగా ఉన్న స్తంభాలను గుర్తించి, వాటిని సరిచేశారు. 485 పాడైన సపోర్టు వైర్లను తొలగించి వాటిస్థానంలో కొత్తతీగెలను అమర్చారు. స్తంభాలు వంగిపోకుండా ఉండేందుకు సపోర్టు వైర్లను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో, చెలకలు, పొలాల్లో లూజు విద్యుత్ వైర్లను తాకిన పశువులు, రైతులు మృతి చెందిన సంఘటనలు కోకొల్లాలుగా ఉన్నాయి. పోల్‌పోల్‌కు మధ్య కిందకు వేలాడుతున్న 2,457 లూజు వైర్లను సరిచేయడంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారు. అనేక ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఈ పొలంబాట ఎంత గానో దోహదపడుతోంది. దీంతో ఇటు గ్రామస్థులు, అటు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మహబూబాబాద్ విద్యుత్ డివిజన్‌లో ఇలా...

సెక్షన్ పేరు	వంగిన విద్యుత్ స్తంభాలు	పాడైన సపోర్టు వైర్లు	సరిచేసిన లూజు వైర్లు
మహ-బాద్ టౌన్- 1	43	02	44
మహ-బాద్ టౌన్- 2	07	01	32
మహబూబాబాద్(రూ)	92	30	121
కేసముద్రం	210	58	176
ఇనుగుర్తి	193	50	146
గూడూరు	227	30	345
అయోధ్యపురం	311	39	514
కొత్తగూడ	322	30	163
కురవి	271	74	283
సీరోలు	168	78	161
డోర్నకల్	155	39	156
గార్ల	167	22	147
కొత్తపేట	129	32	169
మొత్తం :	2395	485	2457

విద్యుత్ మరమ్మతుల్లో డివిజన్‌కు ప్రథమస్థానం



పెరుమాళ్లపెల్లి విజయ్, డీఈ, విద్యుత్‌శాఖ, మహబూబాబాద్

గత రెండు నెలలుగా విద్యుత్ అధికారులు, సిబ్బంది పొలంబాట కార్యక్రమం చేపట్టి కరెంట్ సమస్యలను పరిష్కరిస్తున్నాం. దీంతో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాలో మహబూబాబాద్ డివిజన్ విద్యుత్ మరమ్మతులు చేయడంలో ప్రథమస్థానంలో ఉంది. వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి, కరెంట్ సమస్యలను అడిగి తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరిస్తున్నాం. వీటితోపాటు ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను సైతం వెంటనే పరిష్కరిస్తున్నాం. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

24 గంటల పాటు వైద్య సేవలు బంద్

- వైద్య విద్యార్థిపై అఘాయిత్యానికి నిరసనగా ఐఎంఏ నిర్ణయం

వరంగల్ మెడికల్, ఆగస్టు 16 : కోల్‌కత్తాలో వైద్య విద్యార్థి హత్యాచారానికి నిరసనగా వరంగల్ నగరంలో శనివారం ఉదయం 6 గంటల నుంచి 24 గంటల పాటు వైద్యసేవలునిలిపివేస్తున్నట్లు వరంగల్ ఐఎంఏ శాఖ ప్రకటించింది. ప్రభుత్వ వైద్య సేవల తోపాటు ప్రయివేటు ఆస్పత్రుల్లో కూడా సేవలు నిలిపివేస్తున్నట్లు నేతలు ప్రకటించారు. వైద్య విద్యార్థిపై అత్యాచారం, హత్య ఘటనలు సమాజంలో ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. వైద్యులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా వైద్యులకు ప్రత్యేక రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీసు ఔట్‌పోస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు.

‘నేటి బంద్‌లో పాల్గొనాలి’

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 16 : బంగ్లాదేశ్‌లో హిందువుల పట్ల, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండించాలని హిందూ ఐక్యవేదిక మానుకోట జిల్లా హిందు సమాజ్ సభ్యురాలు దార ఇందుభారతి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. శనివారం జరిగే (నేడు) జిల్లా బంద్‌లో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ స్వచ్ఛందంగా మూసివేసి, శాంతియుతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ కన్నెర్ర

- జిల్లాలో నిరసనలు, మాజీమంత్రి దిష్టిబొమ్మ దహనాలు



వివరాలు 8లో..

మానుకోటలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

అసిస్టెంట్, సబ్ ఇంజనీర్లపై సస్పెన్షన్ వేటు

హనుమకొండ టౌన్, ఆగస్టు 16: వరంగల్ సర్కిల్ పరిధిలోని ఏజే మిల్స్ ఏఈ ఎం.జ్యోతిర్మయినాథ్, గొర్రెకుంట సబ్‌ఇంజనీర్ డి.నరేశ్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్ఈ పి.మధుసూదన్‌రావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుత్ అంతరాయంపై ఓ వినియోగదారుడు ఏఈ జ్యోతిర్మయినాథ్‌కు ఫోన్ చేసి విద్యుత్ సరఫరాను ఎప్పుడు పునరుద్ధరిస్తారని అడగగా, ఏఈ దూషించాడు. అలాగే సబ్ ఇంజనీర్ నరేశ్ కూడా దూషించడంతో ఈ విషయం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దీంతో ఎన్పీడీసీఎల్ యాజమాన్యం ఇద్దరిపై వేటు వేసింది.

ప్రైవేటు ఆస్పత్రుల్లో విజిలెన్స్ దాడులు

వరంగల్ మెడికల్, ఆగస్టు 16: నగరంలోని రెండు ప్రయివేటు ఆస్పత్రుల్లో విజిలెన్స్ విభాగం దాడులు నిర్వహించింది. శుక్రవారం వరంగల్‌లోని సురక్ష ఆస్పత్రి, హనుమకొండలోని ముత్య కిడ్నీ సెంటర్లపై దాడులు చేశారు. ఆరోగ్యశ్రీ అర్హత ఉన్నప్పటికీ రోగుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో దాడులు చేశారు. మరో రెండు ఆస్పత్రులపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ రాజకీయ ఒత్తిడులతో దాడులు తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. ఆరోగ్యశ్రీలో అన్ని అర్హతలున్నప్పటికీ రోగుల వద్ద అదనంగా డబ్బులు వసూలు చేస్తూ రశీదులు కూడా ఇవ్వడం లేదని ఆరోగ్యశ్రీ విజిలెన్స్ విభాగానికి పిర్యాదు అందాయి. దీంతో ఈ ఆస్పత్రులపై అధికారులు దాడి చేసినట్లు తెలిసింది.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

హనుమకొండ టౌన్, ఆగస్టు 16: ద్విచక్రవాహనాల దొంగను శుక్రవారం అరెస్టు చేసినట్లు హనుమకొండ సీఐ వై.సతీష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. శుక్రవారం హనుమకొండ చౌరస్తాలోని కాకాజీకాలనీలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు నెలల కిందట హనుమకొండ బస్టాండ్‌లో చోరీకి గురైన హోండా షైన్ వాహనంతో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మల్లక్కపల్లికి చెందిన రంగు గంగాధర్ పట్టుబడ్డాడు. అదుపులోకి తీసుకొని విచారించగా హైద్రాబాద్‌లోని అమీర్‌పేట, యాదగిరిగుట్ట, స్టేషన్‌ఘన్‌పూర్, చేర్యాలలో కలిపి 5 బైకులు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దొంగలించిన బైకులు గుంటూరువాసి అయిన సుభాన్‌కు అమ్మినట్లు అంగీకరించాడు. నిందితుడి నుంచి బైకును స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరచామన్నారు.

వివాహిత అదృశ్యం



జోగు జ్యోతి (ఫైల్)

వేలేరు, ఆగస్టు 16: వేలేరు మండల కేంద్రానికి చెందిన జోగు జ్యోతి అనే వివాహిత అదృశ్యమైనట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. వేలేరుకు చెందిన జ్యోతి భర్త 9 నెలల కిందట మృతి చెందాడు. అప్పటి నుంచి ఆమె దిగాలుగా ఉంటూ మనో వేదనకు గురైంది. ఈ క్రమంలో ఈ నెల 11న ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఇంట్లో నుంచి వెళ్లి పోయింది. విషయం తెలుసుకున్న బంధువులు, కుటుంబసభ్యులు తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో జ్యోతి రెండో కుమార్తె అర్చన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. జ్యోతి 5.2 అంగుళాల ఎత్తు, ఛామన ఛాయ రంగు కలిగి ఉంటుంది. ఎర్ర చీర, నలుపు బ్లౌజు ధరించి ఉంది. ఆచూకీ తెలిసిన వారు వేలేరు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

FUN FESTIVAL IN THEATERS నేడే చూడండి




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తార్నాక 70 - ఇసిఐఎల్ 6.15,9.15 | సెన్సేషన్ సప్తస్వరా - ఖైరతాబాద్ 6.30pm | స్వప్న 70 - కాటేదాన్ 9.00pm

GEETHA FILM DISTRIBUTERS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES 9299992173


DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

దేవి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.20,11.00 | జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,6.30 | శాంతి - నారాయణగూడ 11.00,6.00
తారకరామ - కాచిగూడ 2.15,9.00 | పద్మావతి - కాచిగూడ 8.00,11.30,2.45,5.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 | ఏఎంబి - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.25,3.55,7.15,10.05

MASS MAHA BLOCKBUSTER నేడే చూడండి




సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విమల్ 70 - బాలానగర్ | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్నన్‌ఘాట్ | తార్నాక 70ఎంఎం - ఇసిఐఎల్ | సెన్సేషన్ సప్తస్వరా - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటేదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

డాక్టర్ పల్లెపాడు దామోదర్‌కు సన్మానం



అవార్డు అందుకుంటున్న పల్లెపాడు దామోదర్

కాళోజీ జంక్షన్, ఆగస్టు 16: వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందుకు దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్‌ను కన్స్యూమర్ కోఆర్డినేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) జాతీయ చైర్మన్ అనంతశర్మ, జాతీయ కన్వెన్షన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈనెల 16, 17 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని అంబాజీలో జరుగుతున్న సీసీఐ జాతీయ కన్వెన్షన్‌లో పల్లెపాడు దామోదర్ దక్షిణాది రాష్ట్రాల తరఫున ప్రాతినిధ్యం వహించి పాల్గొన్నారు. దామోదర్ మూడు దశాబ్ధాలుగా వినియోగదారులను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా తూనికలు, కొలతల్లో జరిగే మోసాలపై, బంగారం కొనుగోలులో హాల్ మార్క్, బీఐఎస్ ప్రాముఖ్యతపై రియల్ ఎస్టేట్, రెగ్యులేటరీ యాక్ట్‌పై ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతిపాండే, ప్రెసిడెంట్ అరుణ్‌కుమార్, వినియోగదారుల జాతీయ కన్వెన్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారుల కేంద్ర కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చక్రపాణి



హనుమకొండ(ఆంధ్రజ్యోతి): వినియోగదారుల కేంద్రకమిటీకి సాంబరాజు చక్రపాణి రెండోసారి వరుసగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవిలో రెండేళ్లు కొనసాగుతారు. గుజరాజ్ రాష్ట్రంలోని అంబాజీలో రెండు రోజులుగా వినియోగదారుల జాతీయ సమావేశాలు జరుగుతున్నాయి. శుక్రవారం జరిగిన ముగింపు సమావేశంలో వినియోగదారుల కేంద్ర కమిటీకి ఎన్నికలు జరగగా, తెలంగాణ నుంచి చక్రపాణి ఎన్నికయ్యారు. కాగా, పల్లె దామోదర్ సీనియర్ సెక్రెటరీగా, అన్నప్రగడ శివపార్వతి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వినియోగదారుల కేంద్ర కమిటీకి నూతన అధ్యక్షురాడిగా గుజరాత్‌కు చెందిన పాండ్య ఎన్నికయ్యారు. అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ డాక్టర్ అనంత శర్మ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. చక్రపాణి మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమంలో కొనసాగుతున్నారు. రాష్ట్ర వినియోగదారుల మండలి అధ్యక్షుడిగా కూడా ఉన్నారు.

సివిల్ సర్వీసెస్ ర్యాంకర్లకు సత్కారం



సివిల్స్ ర్యాంకర్లను సన్మానిస్తున్న వాగ్దేవి సంస్థల అధినేత దేవేందర్‌రెడ్డి

హనుమకొండ టౌన్, ఆగస్టు 16: యూపీఎస్సీ-2023లో ర్యాంకులు సాధించిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురికి శుక్రవారం కిషన్‌పురలోని వాగ్దేవి కళాశాల ఆడిటోరియంలో సత్కరించారు. దీక్ష ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో 'గురువందనం' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ఏపీ మాజీ సీఎస్ ఉమామహేశ్వర్‌రావు, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ వీఎస్ సంపత్ హాజరై పరిపాలనలో సివిల్ సర్వెంట్స్‌కు ఎదురయ్యే సమస్యలను తమ అనుభవాల ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాంకర్లు అనూష కొల్లి, భార్గవ్ కుమార్, కిరణ్ సాయింపు, లవకుమార్, వాగ్దేవి విద్యాసంస్థల అధినేత డాక్టర్ సీహెచ్. దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆగమ్యగోచరంగా వర్సిటీ పీజీ కళాశాలలు

- ఏటేటా తగ్గుతున్న అడ్మిషన్లు
- అభివృద్ధిని పట్టించుకోని వర్సిటీ అధికారులు
- మూసివేతలో జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి కళాశాలలు



కేయూక్యాంపస్, ఆగస్టు 16: కాకతీయ యూనివర్సిటీపరిధిలోని వర్సిటీ పీజీ కళాశాలల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఎంతో ఉదాత్తమైన ఆలోచనలతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప లక్ష్యంతో స్థాపించిన కళాశాలలు నీరుగారిపోతున్నాయి. వర్సిటీ ఉన్నతాధికారులు నిర్లక్ష్య ధోరణి, స్థానిక ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనంలో వర్సిటీ పీజీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. సరైన అధ్యాపకుల్లేక పాఠాలు సరిగ్గా జరుగక విద్యార్థులు పీజీ కళాశాల్లో అడ్మిషన్లు పొందేందుకు వెనకడుగు వేస్తున్నారు. విద్యార్థుల అడ్మిషన్లు లేవని వర్సిటీ అధికారులు పీజీ కళాశాలల్లో అధ్యాపకులను నియమించడం లేదు. దీంతో ఏటేటా పీజీ కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య దారుణంగా పడిపోతోంది.

ఏటేటా తగ్గుతున్న అడ్మిషన్లు

గతంలో వర్సిటీ పరిధిలో జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లిలో వర్సిటీ పీజీ కళాశాలలు ఏర్పాటు చేశారు. జనగామలో ఎంఏ ఇంగ్లీష్, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, మహబూబాబాద్‌లో ఎంఏ తెలుగు, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంఏ ఎకానమిక్స్ కోర్సులను ప్రారంభించారు. అలాగే భూపాలపల్లిలో ఎంఏ ఇంగ్లీష్ కోర్సును అందుబాటులోకి తెచ్చారు. కోర్సులను ప్రారంభించిన వర్సిటీ అధికారులు.. శాశ్వత భవనాలపై దృష్టి సారించకుండా అక్కడి డిగ్రీ కళాశాలల్లోనే కోర్సులను నడిపిస్తున్నారు. సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులకు కూర్చునేందుకు అవకాశం లేక తరగతులు సక్రమంగా నడువడం లేదు. తరగతులు సక్రమంగా నడువకపోవడంతో విద్యార్థులు క్లాస్‌లకు హాజరుకావడం లేదు. సరైన అధ్యాపకులను నియమించకపోవడంతో పాఠాలు సక్రమంగా జరగక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో అడ్మిషన్లపై తీవ్ర ప్రభావం పడుతోంది. క్లాస్‌లు సక్రమంగా జరుగక, సరైన వసతుల్లేక జనగామ పీజీ సెంటర్‌లోని ఎంఎస్సీ కెమిస్ట్రీ కోర్సును రద్దు చేశారు. దీంతో కెమిస్ట్రీ కోర్సును అభ్యసించే జనగామ విద్యార్థులు హనుమకొండకు రావాల్సి వస్తోంది.

స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య వైఖరి

జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్ పీజీ కళాశాలల అభివృద్ధికి విద్యార్థులు ఎంతగానో పోరాటాలు చేశారు. విద్యార్థి సంఘాల నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యేలతోపాటు ఇతర ప్రజాప్రతినిధులను కలిసి పీజీ కళాశాలలకు భూమి కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలని వినతిపత్రాలు అందచేశారు. జనగామ, మహబూబాబాద్‌లో భూ కేటాయింపునకు సంబంధించిన పనులు జరిగిన శాశ్వత భవనాల మాట ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. భూపాలపల్లిలో పీజీ కళాశాలకు భూకేటాయింపు జరగలేదు. కళాశాలకు భూమిని కేటాయించి, శాశ్వత భవనాలు నిర్మిస్తే అక్కడి విద్యార్థులకు పీజీ కోర్సులు చదువుకునే అవకాశం కలుగుతోంది. లేకపోతే రానున్న రోజుల్లో వర్సిటీ పీజీ కళాశాలలు కనుమరుగయ్యే దుస్థితి నెలకొంది.

వర్సిటీ అధికారుల విచిత్ర ధోరణి

పీజీ కళాశాలల మనుగడను దెబ్బతీసేందుకు వర్సిటీ అధికారులు విచిత్ర వైఖరిని అవలంబిస్తున్నారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి పీజీ కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన కొద్దిమంది విద్యార్థులను వర్సిటీ క్యాంపస్‌తో పాటు సుబేదారిలోని పీజీ కళాశాలకు మారుస్తున్నారు. పీజీ సెంటర్లలో ఒక్కో కోర్సులో తగినన్ని అడ్మిషన్లు లేవనే సాకుతో అడ్మిషన్లు పొందిన ఆ కొద్దిమంది విద్యార్థులను అక్రమంగా తమ అడ్మిషన్ పొందిన కళాశాల కాకుండా మరో కళాశాలకు మారుస్తుండంతో పీజీ కళాశాలల లక్ష్యం నీరుగారిపోతోంది. ఆయా పీజీ సెంటర్లలో జాయిన్ అయిన విద్యార్థులు మరో కళాశాలకు మార్చినా అక్కడే అడ్మిషన్‌తోనే పరీక్షలకు అనుమతిస్తున్నారు. అడ్మిషన్ ఒక పీజీ కళాశాలలో చదువు మరో కళాశాలలో నడుస్తుడంతో విద్యార్థులు ఏమీ పాలుపోవడం లేదు.

పీజీ కళాశాల మనుగడపై నీలినీడలు

కర్తుడి చావుకు సవాలక్ష కారణలనే విధంగా.. పీజీ కళాశాలల్లో అడ్మిషన్లు లేవని, తరగతులు జరగడం లేదనే సాకుతో కళాశాల మూసివేతకు వర్సిటీ అధికారులు. రంగం సిద్ధం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఎస్ఎఫ్‌సీ కోర్సులైన పీజీ సెంటర్లలో జీతాలకు సరిపోయే నిధుల్లేక అధ్యాపకులను నియమించకపోవడంతో తరగతులు జరుగడం లేదు. దీంతో విద్యార్థులు కళాశాలకు రావడం లేదు. ఫలితంగా అసలు పీజీ కళాశాల మనుగడపై నీలినీడలు కమ్ముకున్నాయి. పీజీ కళాశాలలు మూసివేస్తే పేద, దళిత, మధ్య తరగతి వర్గాలకు ఉన్నత విద్య అందని దాక్షలాగే మారుతోంది. పీజీ కళాశాలలకు పర్యవేక్షణ బాధ్యతలను ఇన్‌చార్జులకు అప్పగించారు. దీంతో పీజీ కళాశాలలపై పర్యవేక్షణ కొరవడింది. దొందూ దొందే.. అనే ధోరణిలో పీజీ కళాశాల సిబ్బంది, ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లు, తాత్కాలిక అధ్యాపకులు వ్యవరిస్తున్నారు.

పాడైపోతున్న నిర్మల్ పీజీ కళాశాల భవనం

ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నిర్మల్ పీజీ కళాశాల ఎందుకు పనికి రాకుండా పోతోంది. నిర్మల్ పీజీ కళాశాలకు శాశ్వత భవనంతో పాటు ఫర్నిచర్ ఇతర సదుపాయాలున్నప్పటికీ వర్సిటీ అధికారులు నిర్లక్ష్య వైఖరిలో అక్కడ అడ్మిషన్లు లేవు, క్లాస్‌లు జరగడం లేదు. కళాశాలలోని ఫర్నిచర్‌తో పాటు వర్సిటీకి చెందిన భవనం దెబ్బతింటోంది. వర్సిటీ నిధులు రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన భవనం ఎందుకు పనికి రాకుండా పాడైపోతోంది. నిర్మల్ కళాశాలలో ఈ ఏడాదైనా విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి విద్యను అందిస్తే బాగుంటుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసిన విద్యాశాఖ సిబ్బంది



ఎమ్మెల్సీ కోదండరామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యాశాఖ సిబ్బంది

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 16: ఎమ్మెల్సీ ఎన్నికైన కోదండరామ్‌ను ఉమ్మడి జిల్లాలోని విద్యాశాఖలో పనిచేస్తున్న సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కోదండరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ విద్యాశాఖలో పనిచేసున్న సీనియర్ అసిస్టెంటు ఎం.డి. ఫకృద్దీన్, ఆర్జేడీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. ఉస్మాన్ పాషా, జూనియర్ అసిస్టెంట్ ఆర్.అశోక్, జనగామ డీఈవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.పవన్‌కుమార్, ములుగు డీఈవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ టి.దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో 20న జాబ్ మేళా

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 16: ములుగురోడ్‌లోని ప్రభుత్వ బాలుర ఐటీఐలోని వరంగల్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 20న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనాధికారి సీహెచ్. ఉమారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌లోని రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కంపెనీ లిమిటెడ్‌లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆమె తెలిపారు. 35 నుంచి 40 ఏళ్ల పట్టభద్రులైన వివాహితులు మాత్రమే జాబ్‌మేళాలో పాల్గొనాలని ఆమె సూచించారు. ఎంపికైన అభ్యర్థులు రూ.15వేల నుంచి రూ.25వేల వరకు వేతనంతో పాటు అదనంగా పీఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్‌ను అందజేస్తారని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మంగళవారం ఉదయం 11 గంటలకు ములుగురోడ్‌లోని ఉపాధి కార్యాలయంలో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 9573885532 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

డైట్‌లో గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 16: హనుమకొండలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా డైట్ ప్రిన్సిపాల్ డి. వాసంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్దూ మీడియంలో ఫిలాసఫీ, ఉర్దూ లాంగ్వేజ్, సైన్స్ పెడగాగికి ఒక్కో పోస్టు మొత్తం 3, తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో సైన్స్ పెడగాగి ఒక్క పోస్టు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 21లోగా డైట్ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

పోలీసుల అదుపులో ఇద్దరు దళారులు

నర్సంపేట టౌన్, ఆగస్టు 16: నర్సంపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలిప్పిస్తామని అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఓ దళారి ముఠాలోని ఇద్దరిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నా రు. ఇటీవల ప్రభుత్వం కళాశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో 180 పోస్టుల భర్తీ కోసం నవోదయ ఏజెన్సీకి అప్పగించారు. పోస్టుల భర్తీలో అవకతవకలకు పాల్పడుతున్నారని అభ్యర్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ పోస్టుల భర్తీని పారదర్శకంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు. హన్మకొండ జిల్లా పరకాల, నర్సంపేట మండలంలోని ఆకులతండాకు చెందిన కొందరు దళారులు ముఠాగా ఏర్పడి ఉద్యోగాలిప్పిస్తామంటూ అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. దాంతో అభ్యర్థులు విషయాన్ని పోలీసులకు చేరవేశారు. పోలీసులు వలపన్ని ఇద్దరు వ్యక్తులను పట్టుకోగా మరో మహిళ పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఈ విషయంపై పోలీసులను అడుగగా అదుపులోకి తీసుకున్న విషయం వాస్తవమేనని, విచారణ చేస్తున్నామని తెలిపారు.

ఆహా.. ఏమి రుచి!

కూల్‌డ్రింక్స్ తాగుతున్న కోతులు



గుంజేడులో కూల్‌డ్రింక్స్ తాగుతున్న కోతులు

కొత్తగూడ (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 16 : మనుషులేనా కూల్‌డ్రింక్స్ తాగేది.. మేము సేవిస్తాం!! అంటూ కోతులు సవాల్ విసురుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుంజేడు శ్రీముసలమ్మ జాతరకు శుక్రవారం భక్తులు వస్తూ ఆమ్మవారిని దర్శించుకున్న తర్వాత విందు చేసుకుంటున్నారు. అలా భక్తులు ఆదమరవగానే కోతులు వస్తువులు ఎత్తకెళ్తున్నాయి. జాతరలో కూల్‌డ్రిక్స్‌ను తీసుకెళ్లి తాగుతున్నాయి. కూల్‌డింక్స్ తాగుతున్న కోతులను భక్తులు ఆసక్తిగా చూస్తూ ఆశ్చర్యానికి గురవుతున్నారు.

పాపన్న జయంతిని నిర్వహించాలి

వడ్డెపల్లి, ఆగస్టు 16: సర్వాయిపాపన్న గౌడ్ జయంతిని ఈనెల 18న నిర్వహించాలని సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ రాష్ట ఉత్సవ కమిటీ కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ జయంతికి ఉమ్మడి జిల్లాలోని గౌడ, బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఫిర్యాదుదారులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలి

ప్రజల భద్రతతో పాటు మన భద్రత ముఖ్యం : మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

మహబూబాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఫిర్యాదుదారులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి ప్రశాంతతమైన వాతావరణం కల్పించాలని, ప్రజల భద్రతతో పాటు పోలీసుల భద్రత ముఖ్యమని మల్టిజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఐజీకి ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ మొక్కను అందించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలోని శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును, నిషేధిత మావోయిస్టు కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను, జిల్లా శాంతిభద్రతల యొక్క స్థితిగతులను ఎస్పీను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నూతన చట్టాలపై అందరు అవగాహన కలిగి ఉండాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కన్విక్షన్ రేట్‌ను పెంచాలన్నారు. గంజాయి, మత్తుపదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 5ఎస్ అమల్లో భాగంగా పోలీస్‌స్టేషన్‌లలోని రికార్డులను, ఫైల్‌ను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధం గా చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ తిరుపతిరావు, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్‌ప్రతాప్, టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, ఆర్ఎస్సైలు, ఎస్సైలు పాల్గొన్నారు.

తాత కర్మకాండకు వెళ్లివస్తూ..

బైక్ అదుపుతప్పి మనవడి మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

నర్సింహులపేట మండలంలో ఘటన



మృతుడు కుర్ర శ్రీకాంత్



ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుర్ర రాజశేఖర్, పద్మ

నర్సింహులపేట(మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 16 : తాత కర్మకాండకు వెళ్లి వస్తుండగా జరిగిన ప్రమాదంలో మనువడు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం నర్సింహులపేట మండలం వంతడుపుల స్టేజీ వద్ద చోటు చేసుకుంది. ఎస్సై ఎం.సురేష్ తెలిపిన కథనం ప్రకారం. కురవి మండలం సూదనపల్లికి చెందిన కుర్ర వెంకటేశ్వర్లు, సైదమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. ఆర్థికంగా బాగాలేకపోవడంతో వారు 12 ఏళ్లుగా తొర్రూరులో నివాసం ఉంటూ పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వెంకటేశ్వర్లు తండ్రి కుర్ర వీరయ్య ఈనెల 12న సూదనపల్లిలో మృతి చెందాడు. శుక్రవారం తాత ఐదోరోజు కర్మకాండకు మనుమడు కుర్ర రాజశేఖర్, కుర్ర శ్రీకాంత్ (23), అత్త ఎనగందుల పద్మ హాజరై.. తొర్రూరుకు ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్నారు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై వంతడుపుల స్టేజీ వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించపోగా, అదుపుతప్పి ముళ్లపొద్దలోకి దూసుకెళ్లి పల్టీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రగాయాలు కాగా, 108 వాహనంలో స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా శ్రీకాంత్ మృతి చెందాడు. అన్న రాజశేఖర్, అత్త పద్మకు తీవ్రగాయాలైన్ల తెలిపారు. మృతుడి పెద్దనాన్న సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఇప్పటికే తాత మృతితో బాధలో ఉన్న కుటుంబంలో మనుమడు శ్రీకాంత్ మృతి చెందడంతో సూదనపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.



కలెక్టర్ ప్రావీణ్య నుంచి అవార్డును అందుకుంటున్న డాక్టర్ అడ్లూరు నర్సింహమూర్తి

భారత్ సేవా పురస్కార్ అందుకున్న అడ్లూరు


హనుమకొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ గణిత అవధాని, రిటైర్డ్ గణిత అధ్యాపకుడు డాక్టర్ అడ్లూరు నర్సింహమూర్తి శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నుంచి ప్రతిష్మాత్మకమైన భారత సేవా పురస్కార్ అవార్డును అందుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా గణిత రంగంలో చేసిన విశేషమైన సేవలకు గుర్తింపుగా బెంగుళూరుకు చెందిన వెయిల్ ఫౌండేషన్ ఇండియా డాక్టర్ అడ్లూరును భారత సేవా పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ అవార్డు కింద వెయిల్ ఫౌండేషన్ ఇండియా పంపిన ట్రోఫీ, ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా డాక్టర్ నర్సింహమూర్తి స్వీకరించారు.

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఉత్తర్వులు బేఖాతరు

లెక్క చేయని పైడిపల్లి మెడికల్ ఆఫీసర్, ఫార్మసిస్టు


వరంగల్ మెడికల్, ఆగస్టు 16: వైద్య, ఆరోగ్యశాఖలో ఇటీవల జరిగిన బదిలీలలో ఎంజీఎం ఆస్పత్రిలో పనిచేస్తున్న ఫార్మసిస్టు సుచరితకు పీహెచ్‌సీ పైడిపల్లికి పోస్టింగ్స్ ఇచ్చారు. ప్రభుత్వ జీవో నెంబర్ 80 ప్రకారం ఫోకల్ నుంచి ఫోకల్‌కు ఎవరికీ పోస్టింగ్ ఇవ్వరాదు. సుచరితకు జీవోకు విరుద్ధంగా పైడిపల్లికి ట్రాన్స్‌ఫర్ చేయగా, కొందరు ఫార్మసిస్టులు డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సుచరితను వెంటనే పైడిపల్లి నుంచి మరిపెడ పీహెచ్‌సీకి ట్రాన్స్‌ఫర్ చేస్తూ జూలై 31న డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిసింది. ఉత్తర్వుల ప్రకారం ఫార్మసిస్టును మరిపెడకు పంపించాలి కానీ డైరెక్టర్ ఉత్తర్వులను మెడికల్ ఆఫీసర్ సైతం లెక్కచేయకుండా ఇంకా పైడిపల్లిలోనే ఉంచారు. విషయం తెలుసుకున్న వరంగల్ డీఎంహెచ్‌వో కె.వెంకటరమణ.. ఫార్మసిస్టును మరిపెడకు పంపించాలని మెడికల్ ఆఫీసర్‌కు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారు. అయినా కూడా ఫార్మసిస్టును విధుల్లో కొనసాగిస్తున్న మెడికల్ ఆఫీసర్‌పై విచారణ జరిపించి, క్రమ శిక్షణ చర్యలు తీసుకొని ఫార్మసిస్టు సుచరితను వెంటనే మరిపెడకు పంపించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

మెగాస్టార్ జన్మదిన సందర్భంగా
Biggest Block Buster "ఇంద్ర"
ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



GLOBAL CINEMAS RELEASE

MEGASTAR CHIRANJEEVI'S
ICONIC FILM "SHANKARDADA"
RE-RELEASING IN THEATRES
ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల
Sri P.Jaya Babu & B.Kishor Kumar
Proudly Presents



విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఏ/సి - కొత్తపేట

KJR PICTURES THROUGH PARAMJYOTHI FILMS RELEASE 7893208524 & 9848028739

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

దంతాలపల్లి, ఆగస్టు 16 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమానికి వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ముదిరాజుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజ లు చేశారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, నాయకులు వంజా వెంకన్న, దంతాలపల్లి దేవాలయ మండల కమిటీ నాయకులు గోనెల ఎల్లయ్య, వెంకన్న, నర్సయ్య, వెంకటయ్య, సురేష్, గుండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా శోభన్‌నాయక్



కేసముద్రం, ఆగస్టు 16 : భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మహబూబాబాద్ అసెంబ్లీ కన్వీనర్‌గా కేసముద్రం మండలం ధన్నసరి చౌళ్లతండాకు చెందిన ధరావత్ శోభన్‌నాయక్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా శోభన్‌నాయక్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువమోర్చా తరపున కీలకభూమిక పోషిస్తామని తెలిపారు.

'దుగ్యాల సేవలు చిరస్మరణీయం'



అన్నదానం చేస్తున్న దుగ్యాల ట్రస్ట్ సభ్యులు

తొర్రూరు, ఆగస్టు 13 : నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, దివంగత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు. శుక్రవారం దుగ్యాల శ్రీనివాసరావు జయంతి సందర్భంగా తొర్రూరులో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దుగ్యాల శ్రీనివాసరావు చేపట్టిన అభివృద్ధి పనులు చిరస్థాయిలో నిలిచిపోయాయన్నారు. సుమారు 500మందికి అన్నదానం చేపట్టారు. ట్రస్ట్ సభ్యులు రాజు, లక్ష్మణ్, సోమారెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

'విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి'



విద్యార్థులను అభినందిస్తున్న అభ్యాస్ పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌రెడ్డి

తొర్రూరు, ఆగస్టు 16 : విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలని అభ్యాస్ పాఠశాల కరస్పాండెంట్ కె.నరేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో ప్రతిభ కనబర్చగా, వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కూచిపూడి నృత్యంలో విద్యార్థుల ప్రదర్శన అద్వితీయమని కొనియాడారు. పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ సుమలత, రాకేష్, రాధిక, రజిత, వెన్నెల, చంద్రశేఖర్, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ కన్నెర్ర

- జిల్లాలో మాజీమంత్రి దిష్టిబొమ్మల దహనం



నెల్లికుదురులో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



కేసముద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 16 : ఆర్టీసీ బస్సులో మహిళల ఉచిత ప్రయాణాన్ని ఉద్దేశించి మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఆయన దిష్టిబొమ్మలను దహనం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య మాట్లాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల నిరుపేద మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేస్తుంటే ఓర్వలేని మాజీ మంత్రి కేటీఆర్ తన స్థాయిని మర్చి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెన్నూరు విజయ, విజయలక్ష్మి, సరోజ, రాధ, నీరుటి సురేష్‌నాయుడు, బానోత్ ప్రసాద్, రాజు గౌడ్, ఎమ్డీ. హరుణ్, బోడ రవికుమార్, నిమ్మల శ్రీనివాస్, ఎడ్ల రమేష్, హరిసింగ్, నాళ్ల లక్ష్మీనర్సింహారావు, బోనగిరి గిరిధర్‌గుప్తా, బొల్లు రాజు, సల్వాది దిలీప్, జావిద్, కోడి శ్రీను, శాకుల అజయ్, రాందాసు, వంశీ, రియాజ్ అన్సారీ, సిరిపురం వీరన్న, చిరంజీవి, జమీల్, జాకీర్ పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో..

కేసముద్రం పూలే సెంటర్‌లో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. దహనమవుతున్న కేటీఆర్ దిష్టిబొమ్మను ఎమ్మెల్యే కాలుతో తన్నడం చర్చనీయాంశమైంది. టీపీసీసీ సభ్యుడు దస్రునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, బండారు వెంకన్న, పోలెపల్లి వెంకట్‌రెడ్డి, సట్ల శ్రీను పాల్గొన్నారు.

- నెల్లికుదురు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్, నాయకులు హెచ్.వెంకటేశ్వర్లు, రత్నపురం యాకయ్య, పులి వెంకన్న, మౌనేందర్, వేణు, ప్రణయ్, వరిపెల్లి పూర్ణచందర్, ఉప్పలయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.
- ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కూరెల్లి సతీష్, రాజేందర్‌రెడ్డి, బాబురావు, రజినీకుమార్, జనార్థన్, వర్రె కవిత, చిన్నాల కట్టయ్య, చరణ్ పాల్గొన్నారు.
- కొత్తగూడ : ఉచిత బస్ పథకం అమలులో భాగంగా మహిళలపై అనుచిత వాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ పుష్పలత, మాజీ సర్పంచ్‌లు మల్లెల రణధీర్, ఇర్ప రాజేశ్వర్, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, బిట్ల శ్రీనివాస్, నాయకులు హలావత్ సురేష్, సిరిగిరి సురేష్, భీరెల్లి సతీష్‌కుమార్ గుప్తా, నరేందర్, దేశ్యా, ప్రశాంత్‌రెడ్డి, కేదాసు ప్రసాద్, సంగి సంపత్, శివ, రాజు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి'



సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 16 : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.21 వేలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథి రెడ్డి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ వీరభవన్‌లో ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీటీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సమావేశాన్ని శుక్రవారం చిర్ర లక్ష్మీనర్సమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల కనుగుణంగా వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచడంతో పాటు గ్యాస్ బిల్లులు, అంగన్‌వాడీ కేంద్రాల ఇంటి అద్దె బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, సంఘం నేతలు ఎల్లారీశ్వరీ, కీసర, సౌమ్యశ్రీ, ఎమ్డీ.మహమూదా, పెరుగు వరలక్ష్మి, బాదావత్ పద్మ, ఎమ్డీ.రజియా, పెరుగుకుమార్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధుడి మృతి.. కుళ్లిన స్థితిలో మృతదేహం



వెల్పుల బుచ్చయ్య (ఫైల్)

గూడూరు, ఆగస్టు 16 : అనారోగ్యంతో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన సీతానగరంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరానికి చెందిన వెల్పుల బుచ్చయ్య (70)ఇంటి ఒంటరిగానే ఉంటున్నాడు. ఈ క్రమంలో అయన గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యాడు. ఆయన బాగోగులు చూసుకునే వారు ఎవరూ లేకపోవడంతో ఆరోగ్యం క్షీణించి ఇంట్లోనే మృతి చెందాడు. ఈ విషయాన్ని ఎవరూ గుర్తించకపోవడంతో ఇంట్లోనే మృతి చెందిన బుచ్చయ్య మృతదేహం కుళ్లిపోయింది. మృతదేహం కుళ్లి దుర్గంధం వస్తుండడంతో చుట్టుపక్కల వారు ఏమిటి వాసన అని బుచ్చయ్య ఇంటి తలుపులు పగులగొట్టి చూసే సరికి మంచంపై కుళ్లిన మృతదేహం చూసి కుమార్తెకు సమాచారం అందించారు. మృతుడు బుచ్చయ్య భార్య సరోజన గత 40 ఏళ్ల క్రితమే మృతి చెందింది. వారికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు సంతానం. కుమారుడు, కుమార్తెలకు అతనే వివాహం జరిపించాడు. గత 15 సంవత్సరాల క్రితం బుచ్చయ్య కుమారుడు సూరయ్య మృతి చెందాడు. అప్పట్నుంచి బుచ్చయ్య వ్యవసాయం చేసుకుంటూ ఒంటరిగానే జీవిస్తున్నాడు. అనారోగ్యంతో మృతి చెందిన బుచ్చయ్య మృతదేహానికి గ్రామస్థులు, బంధువుల సహకారంతో కుమార్తెలు అంత్యక్రియలు నిర్వహించారు.

'వాజ్‌పేయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి'



మహబూబాబాద్ బీజేపీ పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 16 : మానుకోట పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని, దివంగత అటల్ బీహార్ వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. ఆయన ఫ్లెక్సీకి పూలమాలలు వేసి, నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య మాట్లాడారు. వాజ్‌పేయి మృదుస్వభావి, కవి, రచయిత, మచ్చలేని మహానాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, క్యాచువల్ శ్యాంసుందర్ శర్మ, మోసంగి మురళి, ఇందుభారతి, మారగాని రాజుగౌడ్, వెన్నమల్ల సందీప్, రమేష్‌నాయక్, సతీష్, తరుణ్‌జిత్ రెడ్డి, గౌతమ్, వినయ్, చిరంజీవి, సురేందర్ పాల్గొన్నారు.

- తొర్రూరు : అటల్ బిహారి వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయమని బీజేపీ నాయకులు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. తొర్రూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్ల పంపిణీ చేశారు. అమరవీరుల స్థూపం వద్ద చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూసల శ్రీమాన్, పల్లె కుమార్, రవి బాబు, పులిందర్, నవీన్, యాకయ్య యాదగిరి పాల్గొన్నారు.

దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా శేఖర్



దంతాలపల్లి, ఆగస్టు 16 : బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా దంతాలపల్లికి చెందిన తూర్పాటి శేఖర్ శుక్రవారం ఎన్నికైనట్లు దళిత మోర్చా జిల్లా తూర్పాటి సాయి మహేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో శేఖర్‌ను ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశామన్నారు. శేఖర్ మాట్లాడుతూ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'దళారులను కట్టడి చేయాలి'

మరిపెడ, ఆగస్టు 16 : లేబర్ ఆఫీస్‌కు వచ్చే దళారీలను కట్టడిచేసి అర్హులైన వారికి లేబర్‌కార్డులు, లేబర్ ఇన్సూరెన్స్ సౌకర్యం, ఇతర సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ యూనియన్ సర్వసభ్య సమావేశం మరిపెడ మునిసిపల్‌మండల అధ్యక్షుడు బండ వీరస్వామి అధ్యక్షతన జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా అధికారులు దళారుల ప్రమేయం లేకుండా నిరుపేద కార్మికులకు మాత్రమే ప్రభుత్వం కలిపించే సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. భిక్షం, సైదులు, లక్ష్మణ్, వెంకన్న, శ్రీను, రమేశ్, ఉపేందర్, మదార, లింగన్న పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దవంగర, ఆగస్టు 16 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంసాపత్రాలను అందుకున్న ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్‌ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, ఉద్యోగులు సన్మానించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, రంగు మురళీగౌడ్, బానోతు సీతారాములు, శ్యామ్, వేణు, హరికృష్ణ, వెంకన్న, సోమన్న, నరేష్, యాకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంకర టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్థులు



వెంకటాపురంలో టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్థులు

తొర్రూరు రూరల్, ఆగస్టు 16 : అతివేగంతో వెళ్తున్న కంకర టిప్పర్లను గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన వెంకటాపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు రావుల కిషన్ రెడ్డి, బొలగాని మహేష్, నలుమాస వీరబాబు, గాధగాని రాంబాబు, విష్ణు మాట్లాడుతూ హరిపిరాల గ్రామ శివారులో జరుగుతున్న పనులకు కంకర తీసుకెళ్తున్న టిప్పర్లు అతివేగంతో వెళ్తున్నాయన్నారు. గ్రామం మధ్యలో నుంచి వెళ్తున్న సమయంలో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రహదారిపై వస్తున్న వృద్ధులు, పిల్లలు, ప్రజలు భయాందోళన చెందుతున్నట్లు తెలిపారు. దీనికి తోడు గ్రామంలోని రోడ్లు ధ్వంసమవుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే టిప్పర్లను అడ్డుకొని నిరసన తెలిపామన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు, ఆగస్టు 16 : మండలంలోని మన్నెగూడెంకు చెందిన చరణ్యకు ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకులు బొమ్మకంటి వెంకట్‌గౌడ్ లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకన్న, రవీందర్, అశోక్, నాగమల్లేష్, జితేందర్, ఉపేందర్, సైదులు, చిరంజీవి, శ్రీను, లచ్చయ్య పాల్గొన్నారు.

రుణమాఫీ సంబురం!

(5వ పేజీ తరువాయి)

రైతులకు రూ.2,241.79కోట్ల రుణమాఫీని చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తికాకముందే రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంపట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ కాకపోవటతో ఆందోళనలో ఉండగా.. అలాంటి వారి నుంచి కలెక్టరేట్లలోనే హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తుండటం కొంత ఊరట నిస్తోంది. త్వరలోనే ఆ సాంకేతిక సమస్యలను అధిగమించి ఈ నెలాఖరుకల్లా పూర్తి ప్రక్రియను పూర్తిచేస్తామని ఇటీవల భూపాలపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించడం, ఆ మేరకు అధికారులు కూడా కసరత్తు ప్రారంభించడంతో మాఫీ వర్తించని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

నిబంధనల మేరకే వాహనాలు నడపాలి

- తొర్రూరు సీఐ జగదీష్

తొర్రూరు, ఆగస్టు 16 : ప్రభుత్వ నిబంధనల మేరకే ఆటో డ్రైవర్లు వాహనాలు నడపాలని తొర్రూరు సీఐ కె.జగదీశ్ అన్నారు. శుక్రవారం స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఆటో ఓనర్ వివరాలు కనిపించేలా ప్రత్యేక స్టిక్కరింగ్ చేసుకోవాలని ఆదేశించారు. ఎస్సై ఉపేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

'వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి'



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న సూర్య

కొత్తగూడ, ఆగస్టు 16 : వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యంగా ఉండాలని పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క తనయుడు సూర్య సూచించారు. కొత్తగూడలో శుక్రవారం సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సూర్య మాట్లాడుతూ హన్మకొండలోని బంధన్ ఆస్పత్రి వైద్యులు, స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు 15వందల మందికి ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ చేశారు. బంధన్ ఆస్పత్రి వైద్యులు రమేష్, నవీన్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యధికారి శివ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్యరాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ పుష్పలత, మాజీ సర్పంచ్‌లు మల్లెల రణధీర్, ఇర్ప రాజేశ్వర్, జిల్లా నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

కేసముద్రం, ఆగస్టు 16 : కేసముద్రంలో శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటైన సమావేశంలో గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న, మండల అధ్యక్షుడు బబ్బురు ఉప్పలయ్య, కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, బండారు శంకరయ్య, ఓరుగంటి వెంకన్న పాల్గొన్నారు.

పోలీసుల దాడి అమానుషం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గ కేంద్రంలో అక్కడి పోలీసులు ఎన్డీ పార్టీ నేతలపై దాడి చేయడాన్ని ప్రతీ ఒక్కరు ఖండించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవనంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రైతు రుణమాఫీలో జాప్యం తగదు : బీజేపీ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 16 : రైతులకు రుణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని బీజేపీ అనుబంధ మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 58.33 లక్షలమంది రైతులు ఉంటే అందులో కేవలం 30.20 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి ఇంకా 28 లక్షల మంది పైచిలుకు రైతులకు ఇంకా రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తక్షణమే రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చంద్రకళ, విజయ, మంగమ్మ, రజిని, సుమలత పాల్గొన్నారు.

మట్టి తరలింపుపై తహసీల్దార్ విచారణ



మట్టి తరలిస్తున్న ఎక్స్‌కవేటర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ దామోదర్

కేసముద్రం, ఆగస్టు 16 : కేసముద్రం విలేజి పరిధిలో మట్టి తరలిస్తున్న విషయంపై శుక్రవారం తహసీల్దార్ దామోదర్, ఆర్ఐ సౌజన్య విచారణ జరిపారు. మూతపడిన క్వారీలో కొద్దిరోజులుగా టిప్పర్లు, ఎక్స్‌కవేటర్ యంత్రంతో మట్టిని తవ్వుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ క్వారీ వద్దకు వెళ్లగా ఎక్స్‌కవేటర్ యంత్రం మినహా ఆ ప్రాంతంలో ఎవరూ లేరు. దీంతో అక్కడ సిబ్బందిని కాపలాపెట్టి ఎక్స్‌కవేటర్ నిర్వాహకులు రాగానే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

'అభివృద్ధికి నిధులు కేటాయించాలి'

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 16 : మానుకోట మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సీడీపీ నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, నాగెల్లి యాకమ్మ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన 'వార్డు బాట-ప్రజా మాట' శుక్రవారం ఏడవ రోజుకు చేరుకుంది. మునిసిపల్ 21,22,23 వార్డుల్లో పర్యటించి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రోజు పద్మ, ఆలేటి మహేష్, మమత, నాగయ్య, శ్రీను, షబ్బీర్, రమేష్, కౌసర్, సుజాత, ప్రమీల పాల్గొన్నారు.

'కోదండరామ్‌కు ఎమ్మెల్సీ రావడం అభినందనీయం'



కోదండరామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కూరపాటి వెంకట్‌నారాయణ

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 16 : ప్రొఫెసర్ కోదండరామ్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిరావడం అభినందనీయమని ప్రముఖ సామాజిక ఆర్థికవేత్త, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ, కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ సదానందం అన్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో శుక్రవారం జరిగిన ఎమ్మెల్సీగా కోదండరామ్ ప్రమాణస్వీకారోత్సవానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోదండరామ్ లాంటి మేధావులకు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించి, విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయ పడ్డారు.

తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు



స్వీట్లు తినిపించుకుంటున్న తెలంగాణ జన సమితి నేతలు

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 16 : తెలంగాణ జన సమితి (టీజేఎస్) వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి దక్కడం తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపుగాభావిస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోలి సత్యనారాయణ అన్నారు. కోదండరామ్ శాసనమండలిసభ్యుడు (ఎమ్మెల్సీ)గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మహబూబాబాద్‌లో టీజేఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోదండరామ్‌కు చట్టసభల్లో ప్రజాసమస్యలపై తమ వాణిని విన్పించే అవకాశం వచ్చిందని చెప్పారు. ఇరుగు మనోజ్, మాలోతు రవినాయక్, ఎమ్డీ. గౌస్‌పాషా, శంకర్, ముత్తయ్య, కృష్ణ పాల్గొన్నారు.

అండర్-16 క్రికెట్‌కు ముగ్గురి ఎంపిక



ధర్మచరణ్‌రెడ్డి, చిన్మయితేజ్, తరుణ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 16 : హైదరాబాద్‌లో త్వరలో జరగనున్న అండర్-16 క్రికెట్ జట్టుకు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ నుంచి ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి శుక్రవారం తెలిపారు. మానుకోట నుంచి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపులో శిక్షణ పొందిన భామనపల్లి ధర్మచరణ్‌రెడ్డి, వెల్ది చిన్మయి తేజ్, మామిండ్లపల్లి తరుణ్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ బాధ్యులు మెతుకు కుమార్, తోట వినయ్‌కుమార్, అయిలి సంతోష్ అభినందించారు.

ఉద్యమ సంఘాల బాధ్యుల ఆధ్వర్యంలో

జిల్లా ఉత్తమ అధికారికి సన్మానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 16 : మహబూబాబాద్ జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్న జిల్లా బీసీ అభివృద్ధిశాఖ అధికారి నరసింహస్వామిని వివిధ ఉద్యమ సంఘాల బాధ్యులు సన్మానించారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో శుక్రవారం బీసీ అభివృద్ధి అధికారి నరసింహస్వామిని శాలువా కప్పి సన్మానించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను జిల్లా ఉత్తమ అధికారులుగా ఎంపిక చేసి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సత్కరించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు. భవిష్యత్తులో బీసీ సంక్షేమశాఖ అభివృద్ధికి కృషి చేయాలని ఉద్యమ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొర్రోజు లింగన్న, బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మంద శశికుమార్, బీసీ నాయకులు నరేష్‌యాదవ్, గిరిజన నాయకులు వినయ్, దళిత నాయకులు పుచ్చకాయల ఉపేందర్, మనోహర్, బీసీ సంక్షేమశాఖ కార్యాలయ సిబ్బంది సందీప్, శ్రీకర్, యాకూబ్‌పాషా, నాగరాజు పాల్గొన్నారు.



WANTED
★ లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నీచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ & బాయ్స్, మార్కెటింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సం.ప్ర॥ 9347881523, 8341134777
AJW-199009

WANTED
★ Wanted Tutors 6th to 9th విద్యార్థులను 6pm to 8:30pm చదివించుటకు Maths Background కలిగిన M/F Tutors కావలెను. Sharath Tutorials, Near Gopalswamy Temple, Warangal. Cell 9949202402
AJW-199155

WANTED
★ హన్మకొండ, చౌరస్తా లోని రెడిమెడ్ బట్టల షాపులో పని చేయుటకు సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను Cont : 9908925685
AJW-199079

WANTED TEACHERS
★ Telugu 1st To 8th Class P.E.T. (Un Married) New Vision High School, Near Girnibavi (Vill) Laknepally (Mdl), Narsampet. Dist Wgl Cell : 9550633624, 9849464761
AJW-188277

TO-LET
★ HNK చౌరస్తా Bata Shop ప్రక్క బిల్డింగ్‌లో 4th Floor లో సింగిల్ రూమ్ (షెడ్)Ltd. ఫ్యామిలీకి, బేచ్‌లర్ ఫ్యామిలీకి అనుకూలం మరియు 1st Floor లో 1రూమ్ కమర్షియల్ మ్యాచింగ్ సెంటర్, టెంగుహాల్, టైలరింగ్ షాప్, Any Office కు అనుకూలం Cont: 9849881766
AJW-199078

అంజనీ వాటర్ ప్రూఫింగ్
★ రూఫ్, స్లాబ్, టెర్రస్, సైడ్ గోడ, బాత్రూమ్, వాటర్ ట్యాంక్ లీకేజీలను అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవంగల టెక్నీషియన్స్‌తో 10 సం.ల గ్యారంటీతో అరికట్టబడును. సెల్: 8688052198
AJH-491

మా చిత్రంలో నటించే అవకాశం
★ [illegible]
AJH-002567

HOUSE FOR SALE
★ HNK, యాదవ్ నగర్ నుంచి రెడ్డిపురం రోడ్‌లో విజయలక్ష్మి కాలనీ, రోడ్ నెం.2లో 30 ఫీట్ల రోడ్ G+1 పర్మిషన్ గల 133 ఇల్లు 30x40 East / North అమ్మబడును. సం.ప్ర॥9700101918
AJW-5730

KUDA PLOTS FOR SALE
★ రాంపూర్ ORR నుండి పెంబర్తి (NH 163) వెళ్లే 60ft రోడ్డుకి Kuda Layout Plots కేవలం Rs. 7500/- Sq.Yards. 1 Year EMI Facility. Cont : 9553182182
AJW-199076

EMI పద్ధతిలో PLOTS అడ్వాన్స్ రిజిస్ట్రేషన్
★ EMI పద్ధతిలో 1,50,000/-లకే 121 చ॥గ॥ల ఫామ్ ల్యాండ్ అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ చేయబడును. సం.ప్ర॥ 9704128229, 9154047144
AJW-199074

PLOTS FOR SALE
★ DTCP & RERA అప్రూవ్డ్ లే-అవుట్ ప్లాట్లు ములుగు జిల్లా కేంద్రానికి దగ్గరలో జంగాలపల్లి నందు, వరంగల్-ఏటూరునాగారం NH-163, 200 Ft.రోడ్డుకు ఆనుకొని వెంచర్ నందు ప్లాట్లు అమ్మబడును. సం.ప్ర॥ 7416975767
AJW-2316

PLOT FOR SALE
★ కోమల్ల టోల్‌గేట్ దగ్గరలో Wgl to Hyd NH-163 కి 2వ బిట్, వంగపల్లిలో DTCP NH2nd Bit, కొలనుపాకలో ఫార్మ్ ల్యాండ్ వెంచర్‌లో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. సం.ప్ర॥ 9573735007
AJW-5722

LAND FOR SALE
★ తొర్రూరు మం॥ ఫత్తేపూర్ గ్రామంలో గల 3 ఎకరాల చెలక, 3 ఎకరాల పొలం, 4 ఎకరాల చెరువు భూమి మొత్తం అమ్మబడును. పూర్తి వివరాలకై సం.ప్ర॥ 9000105205
AJW-188271

స్థలం అమ్మబడును
★ కాజీపేట, వెంకటాద్రినగర్, స్ట్రీట్ నెం.9లో 116 చ॥గజాల స్థలం అమ్మబడును. (ఓల్డ్ కన్‌స్ట్రక్షన్ విత్ స్లాబ్) వెంటనే సంప్రదించండి. సెల్ : 9849386156
AJW-5726

FLAT FOR SALE
★ Hunter Road Warangal 3BHk Flat 1970 Sft 2nd Floor with Wood work @ Yathiraja Nilayam Nilayam. Cell : 9849455000, 9490022014
AJH-16342

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ